నరసింహ స్వామివారిని దర్శించుకున్న స్పీకర్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : గుంటూరు జిల్లా మంగళగిరిలో వెలిసి ఉన్న శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని మరియు పానకాల నరసింహ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం దంపతులు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈవో స్పీకర్ తమ్మినేని దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందజేశారు.

నేడు ఏపీ సొండికుల సంక్షేమ సంఘం సమావేశం

విశాలాంధ్ర-రణస్థలం : ఆంధ్రప్రదేశ్ సొండికుల సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి విస్తృత కార్యవర్గ సమావేశం ఆదివారం ఉదయం10 గంటలకు శ్రీకాకుళం జిల్లా, టెక్కలి డిగ్రీ కళాశాల సెమినార్ హాల్లో టెక్కలి సొండికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు రణస్థలం సంఘ ప్రతినిధి శనాపతి వరప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం ఏ.పి. సొండికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కాశీ విశ్వనాథ చౌదరి అధ్యక్షతన రాష్ట్రస్థాయి విస్తృత కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు. ఈ సమావేశమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల అన్ని జిల్లాల సంఘ కార్యవర్గ సభ్యులు, ప్రాంతీయ మరియు మండల కార్యవర్గ సభ్యులు ముఖ్యంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విధిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

8న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- శ్రీకాకుళం : జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఏప్రిల్ 8న నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధి కారి వెంకట్రామన్ తెలిపారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సమావేశం ఏప్రిల్ 8, శనివారం ఉదయం 10.30 గంట లకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రారంభం అవుతుందని చెప్పారు. ఈ సమావేశా నికి సభ్యులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

నేడు కొత్తూరులో ఎమ్మెల్యే శాంతి బిజీబిజీ

విశాలాంధ్ర-కొత్తూరు : పాతపట్నం ఎమ్మెల్యే శాంతి ఆదివారం కొత్తూరు మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని బిజీబిజీగా గడపనున్నారు. ఉదయం 11 గంటలకు కొత్తూరు పాత తహశీల్దార్ కార్యాలయం ప్రాంతంలో ఐటీడీఏ నిధులతో మంజూరైన విత్తన నిల్వా కేంద్ర భావన నిర్మాణానికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి భూమి పూజ చేస్తారు అనంతరం కుంటిభద్ర గ్రామంలో నిర్మాణం జరిగిన మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం మండలం మహసింగిలో కొత్తగా ఏర్పాటుచేసి అంబెద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే శాంతి ఆవిష్కరిస్తారు.

నిత్యం వరదలతో తడిసి ముద్దవుతున్న కొత్తూరు

విశాలాంధ్ర-కొత్తూరు : కేంద్రంలో గడిచిన పది రోజులుగా రోజు ఏదో ఒక సమయానికి భారీ వర్షం కురుస్తుండడంతో మండల కేంద్రం కొత్తూరు తడిసి ముద్దవుతుంది. ఇక్కడ నాలుగు రోడ్ల కూడలిలో బత్తిలి, పాలకుండ వైపు తారు రోడ్లు పల్లపు ప్రాంతం కావడంతో వర్షం నీరు ఎటూ వెళ్లకుండా నిల్వ ఉండడంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని పల్లపు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ఈ ప్రాంతాల్లో రోడ్లు ఎత్తు చెయ్యవలసిన అవసరం ఉంది. ఆర్ అండ్ బి శాఖాధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

నాటుసారా విక్రయాలను అరికట్టాలి

- పోలీసులకు వినతి అందజేసిన జనసేన నాయకులు లోళ్ళ రాజేష్

విశాలాంధ్ర-కవిటి : కవిటి ఉద్దాన ప్రాంతంలో నాటు సారా ఏరులైపారుతోందని ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన నాయకులు లోళ్ళ రాజేష్ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రమైన కవిటి పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ జడ్డెడ రూప్ కుమార్ కు జనసేన నాయకులు లొల్ల రాజేష్ స్థానిక జనసేన నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలు కావడంతో మద్యం విక్రయాలు మారుమూల గ్రామాల్లో అధిక సంఖ్యలో సాగుతున్నాయని తక్షణమే పోలీసు వారు దాడులు చేపట్టి సారావిక్రయాలను ఆరికట్టాలని లేని పక్షంలో తమ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పొళ్లాయి ఉమాపతి,జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్దానం కుర్రోడు... సబ్‌లెఫ్టినెంట్‌గా ఎదిగాడు

విశాలాంధ్ర-కవిటి/సోంపేట : కవిటి ఉద్దానం గొండ్యాలపుట్టుగ గ్రామానికి చెందిన దుద్ది వేణు గత పదేళ్లుగా నేవీలో టైలర్‌గా పని చేస్తూ శనివారం సబ్‌లెఫ్టినెంట్‌గా పదోన్నతి పొంది సంబంధిత బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ఆయన అండమాన్‌లో నేవి మైత్రీ విభాగంలో పని చేస్తున్నారు. అతితక్కువ వయస్సులో పదేళ్ల టైలర్‌గా సేవచేసి ఎస్ఎస్‌బి ఇంటర్వ్యూలో తొలి అవకాశంలోనే మెరుగైన ఉత్తీర్ణత సాధించి సబ్‌లెఫ్టినెంట్ హోదాలో నియమించబడినట్లు వేణు విశాలాంధ్రకు తెలిపారు. గొండ్యాలపుట్టుగ గ్రామంలో దుద్ది ఢిల్లేశ్వరరావు సారమ్మ దంపతులు కుమారుడు ఇంటర్మీడియెట్ వరకు ఇక్కడే చదివి స్వయంకృషితో తల్లిదండ్రుల సహకారంతో నేవీలో ఉద్యోగం సంపాదించి అనంతరం ఇలా పదోన్నతి పొందడం పట్ల స్వగ్రామం గొండ్యాలపుట్టుగలో హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి. వేణు పదోన్నతి పట్ల సోంపేటకు చెందిన శ్రీశయన చైతన్యదీపిక వేణుకు అభినందనలు తెలిపింది.

డ్వాక్రా మహిళలకు రూ.11.50కోట్లు వైఎస్ఆర్ ఆసరా మంజూరు

మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : రాష్ట్రంలోని అక్కా, చెల్లెమ్మలు వారి కాళ్ళ మీద నిలబడే టట్టుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా రాష్ట్ర ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి పలువురు వ్యాపారవేత్తలతో ఒప్పందాలు చేస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం మండలంలోని డ్వాక్రా మహిళా సంఘ సభ్యులకు వైఎస్ఆర్ ఆసరా పథకం క్రింద మూడవ విడత క్రింద రూ.11.50కోట్లు చెక్కు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ మహిళల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అమూల్, యూనీలీవర్, హిందూస్థాన్, ఐటీసి, రిలయన్స్ తదితర వ్యాపార సంస్థల దిగ్గజాలతో ఒప్పందం కుదుర్చుకొని, సున్నా వడ్డీ వంటి పథకాలతో సుస్థిరమైన ఆర్థికాభివృద్ధికి జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో ఎక్కడా వివక్ష, లంచాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్, పరియా విజయకుమారి, డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, మాజీ కేంద్ర మంత్రి, డా.కిల్లి కృపారాణి, ఎంపిపి, ఆరంగి మురళీధర్, జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణ, పిఏసియస్ అధ్యక్షులు, పాగోటి ప్రభాకరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత

- పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలి

- ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఎచ్చెర్ల మండలం బాలయోగి గురుకుల పాఠశాలలో శనివారం ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత సూర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు అట్టలు, పెన్నులు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యతోనే ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని, విద్యార్థులు క్రమశిక్షణతో రాణించి పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. గత పదిరోజులుగా శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్ష రాసేందుకు అవసరమైన సామాగ్రిని అందించినట్టు చెప్పారు. విద్యార్థికి పదోతరగతి ఎంతో కీలకమైన దశ అని, ఈ పరీక్షల్లో ఎవరైతే మంచి మార్కులు సాధిస్తే వారే భవిష్యత్‌లో అనేక రంగాల్లో రాణించ గలరని చెప్పారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను, విషయాలను ప్రణాళిక బద్ధంగా చదివి పరీక్షల్లో రాయాలన్నారు. 3వతేదీ నుంచి పదోతరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న లైబ్రేరియన్ ఉద్యోగాలను భర్తీ చేయాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లైబ్రేరియన్ ఉద్యోగాలను మరియు డిజిటల్ లైబ్రరీలో బిఎల్ఐసి, ఎమ్ఎల్ఐసి కోర్స్ చేసిన వారికి మాత్రమే అవకాశం ఇవ్వాలని కోరుతూ శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ సైన్స్ నిరుద్యోగ జేఏసి ఉత్తరాంధ్ర నాయకుడు జామి శ్రీకాంత్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు రౌతు వేణు, సెక్రటరీ కమల్ కుమార్ విజయనగరం లో జరిగిన మనం మన గ్రంథాలయం కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందపాటి శేషగిరిరావును కలిసి విజ్ఞప్తి చేశారు. జేఏసి నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రంథాలయాలలో ఎలాంటి నోటిఫికేషన్ తీయట్లేదని అభ్యర్థులకు కూడా వయోపరిమితి దాటిపోతుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే అన్ని శాఖలలో ఖాళీగా ఉన్న లైబ్రేరియన్ పోస్టులను తీయాలని అన్నారు, సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో కూడా లైబ్రేరియన్ పోస్టులను తీస్తాం అని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. డిజిటల్ లైబ్రరీలో కూడా తమకే అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి మందపాటి శేషగిరిరావు స్పందిస్తూ అభ్యర్థులకు అన్యాయం జరగకుండా చూస్తానని అన్నారు. ఈ విషయాన్ని జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇతర జేఏసి నాయకులు పాల్గొన్నారు.

జిరాయితీ భూములకు రెక్కలు

చేతులు మారిన లక్షలాది రూపాయలు..?

విశాలాంధ్ర-పలాస : రాజకీయ అధికారం, ధనం, పలుకుబడిని అడ్డంగా పెట్టుకొని పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో పలుకుబడి గల పెద్ద మనుషులు, రాజకీయ నాయకులు చెలరేగిపోతున్నారు. గతంలో ప్రభుత్వ భూములు కనిపిస్తే బహిరంగంగా దర్జాగా ఆక్రమించుకొని అమ్మకాలు జరిపి కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయితే ఇప్పుడు వారి కళ్లు ఖాళీగా ఉన్న జిరాయితీ భూములపై పడ్డాయి. వీరికి కొంతమంది రెవిన్యూ అధికారులు అండదండలు ఉండడంతో తప్పుడు రికార్డులు సృష్టించి బాహాటంగా కబ్జాలకు పాల్పడుతున్నారు. పలాస నియోజకవర్గంలో ఇటీవల భూ ఆక్రమణలు జరిగిపోతున్నాయని ఆరోపణలు రావడంతో స్వయంగా రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదరి అప్పలరాజు స్పందించి కబ్జాలకు గురైన భూములను కాపాడేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అయినా కొంతమంది తమ కబ్జాలను కొనసాగిస్తునే ఉన్నారు. గతంలో ప్రభుత్వ భూములపై దృష్టిసారించిన వీరు కొత్తగా జిరాయితీ భూములను తప్పుడు రికార్డులతో ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మృతుల పేరుతో భూములను కాజేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ అంబుసోలి ప్రాంతంలో సర్వే నెం.391/6బిలో సుమారు పది కోట్ల రూపాయలు విలువైన 82 సెంట్ల భూమిపై అక్రమార్కుల కన్ను పడింది. ఈ సర్వే నెంబరులో జిరాయితీ భూమి ఉండగా తాళభద్రకు వెళ్లే రహదారికి అనించి ఉన్న జిరాయితీ భూమిలో కొంత భాగం తమకు ఉందని, విశాఖలో నివాసిస్తున్న బినామీ పేరుతో రెవిన్యూ అధికారుల అండదండలతో రికార్డులు తయారు చేశారు. ఈ భూమితో పాటు రెండు వైపుల ఉన్న జిరాయితీ భూమి కూడా కబ్జా చేసేందుకు తప్పుడు రికార్డులు సృష్టించినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా 2023 ఫిబ్రవరి 6వ తేదీన తండ్రి పేరు లేకుండానే కొంచాడ గణపతి పేరుతో అడంగల్, 1బిని స్థానిక తహశీల్దార్ ఎల్.మధుసూధనరావు సంతకంతో బయట పడ్డాయి. దీంతో జిరాయితీ భూమి గల ప్రస్తుత మున్సిపల్ వైసీపీ నాయకుడు ఒకరు ఖంగుతిన్నారు. ఆయనకు చెందిన 30సెంట్లు భూమితో పాటు అంపోలు హరిక్రిష్ణకు చెందిన 50 మూరల భూమి కూడా ఆక్రమార్కులు కలుపుకొని కబ్జా చేసి అమ్మకాలు చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. కాగా ఇదే సర్వే నెంబరులో కొంచాడ సూర్యరావు కూడా కొంత జిరాయితీ స్థలం ఉంది. ఈ స్థలంపై గతంలో తహశీల్దార్‌గా పని చేసిన పార్వతీశం పొజిషన్ సర్టిఫికేట్ కూడా మంజూరు చేశారు. 391/6బిలో జిరాయితీ భూమిని సుమారు 20మంది అమ్మకాలు కొనుగోలు చేసినట్లు సబ్ రిజిస్ట్రారు కార్యాలయం రికార్డులు నమోదైంది. ఇంత జరుగుతున్నా ఈ ఖరీదైన స్థలంను కబ్జా చేసేందుకు విశాఖ జిల్లా గాజువాక తహశీల్దార్ కార్యాలయంలో తప్పుడు పత్రాలు సృష్టించి వారి నుంచి కాశీబుగ్గకు చెందిన ఒక మెడికల్ రిప్రజెంటేటివ్ అగ్రిమెంట్ పొందినట్లు సృష్టించి వెనుక 5గురు సహకారంతో జిరాయితీ స్థలాన్ని అమ్మకాలకు ప్రయత్నించినట్లు సమాచారం. దీనిని పలాసకు చెందిన వైసీపీ నాయకులు ఆ స్థలాన్ని కొనుగోలు చేసేందుకు అడ్వాన్సు చెల్లించినట్లు తెలుస్తోంది. ఈ జిరాయితీ భూమిపై మోటేషన్ కోసం ధరఖాస్తు కూడా చేసినట్లు సమాచారం. ఈ విషయమై పలాస తహశీల్దార్ ఎల్.మధుసూధనరావును వివరణ కోరగా మోటేషన్‌కు ధరఖాస్తు రావడం వాస్తవమని, దానిని మొదటి విడతగా తిరస్కరించానని, రెండోసారి ధరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయవచ్చని చెప్పడం వెనుక చాలా అనుమానాలు కలుగుతున్నాయి. 10 కోట్ల రూపాయలు విలువైన ఖరీదు గల జిరాయితీ స్థలం కబ్జా చేసేందుకు ఇప్పటికే కోటి రూపాయలు చేతులు మారినట్లు సమాచారం. ఉన్నతాధికారులు రెవిన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి తతంగాన్ని విచారించి జిరాయితీ భూములు గల వారిని కాపాడాలని కోరుతున్నారు.

మగువల ఆత్మగౌరవం పెంచేందుకే ఆసరా

రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : మగువల ఆత్మ గౌరవం పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రీతిలో ఆసరా పథకాన్ని అమలు చేస్తోందని, ఇందుకోసం నాలుగు విడతల్లో రుణాల చెల్లింపునకు సమ్మతించిందని, ఇంటిని నడిపే సారథికి చేయూతగా నిలిచి, బాధ్యతలు పంచుకునే గృహిణులకు మరింత ఊతం ఇచ్చేందుకు ఈ పథకం రూపకల్పన సాగిందని, దీని ఉద్దేశం గ్రహించి మేలు చేసే ప్రభుత్వానికి అంతా మద్దతుగా నిలవాలని రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు పిలుపు ఇచ్చారు. అంబటివానిపేట, సాందీపని స్కూల్ ప్రాంగణంలో ఆసరా లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి శ్రీకూర్మం, కె.సైరిగాం, అంపోలు, గొంటి, రామ చంద్రపురం, వాడాడ గ్రామాల్లోని లబ్ధిదారులు తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ సీఎం జగన్ కు మీ మీద అపారమైన నమ్మకం ఉందని, రానున్న రోజుల్లో మీ అండదండలు ఉండాలని, ఆ రోజు పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాల రద్దుకు కార్యాచరణ రూపొందించి, ఇచ్చిన మాట ప్రకారం రుణాలు చెల్లింపునకు మార్గ నిర్దేశం చేస్తూ, ఇప్పటికే మూడు విడతలలో చెల్లించిన విషయాన్ని మీరంతా గుర్తించాలన్నారు. నిత్యం కుటుంబ భారం మోసే మహిళలకు అండగా ఉండేందుకు, వారి బాధ్యతల నిర్వర్తింపుల్లో ఆర్థిక అవరోధాలు అధిగమించేందుకు, రానున్న కాలంలో రుణాల చెల్లింపు పూర్తయితే కొత్త రుణాల వర్తింపు సుసాధ్యం అయ్యేందుకు వీలుగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం దుర్వినియోగం కాకుండా అంతా నడుచుకోవాలని, గ్రూపు లను మరింతగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. పురుషులతో సమానంగా రాణించే గ్రామీణ మహిళలకు ఓ అన్నగా జగన్ అండగా నిలుస్తున్నారని, ఓ కొడుకుగా ఆయా కుటుంబాలకు చేదోడు వాదోడు అవుతున్నారని, ఈ విషయాన్ని గుర్తించి మీరంతా మీ మీ సంఘాల బలోపేతానికి, కుటుంబాలలో ఆర్థిక సంబంధ వ్యవహారాల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేలుచేసే ప్రభుత్వానికి మరోసారి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నా ఇలాంటి పెద్ద ఎత్తున సహాయం దేశంలో మరే ఇతర రాష్ట్రం చేయడం లేదని, దీనికి కారణం 2019 ఎన్నికల్లో మీరు ఓట్లు వేసి గెలిపించడం వల్లనే సాధ్యం అయ్యిందన్నారు. గత ప్రభుత్వం మీకు ఇవ్వాల్సినవి మింగేస్తే.. మన ప్రభుత్వం మాత్రం పేదలకు అందాల్సినవి అన్నీ సజావుగా మధ్యవర్తుల ప్రమేయం అన్నది లేకుండ, సంక్షేమ పథకాలు అందిస్తుందని, గొప్ప మనసు ఉన్న ముఖ్యమంత్రిగా జగన్ నిలిచిపోతారన్నారు. సంక్షేమాన్ని ఇంత పెద్ద ఎత్తున పారదర్శకంగా అమలు చేస్తూ ఉంటే సీఎం ను ఉద్దేశించి విపక్షాలు ఏవేవో ఆరోపణలు చేస్తూ ఉన్నాయని, ఇవన్నీ అనాలోచిత పనులని, జగన్మోహన్ రెడ్డి డబ్బులు వృథా చేస్తున్నారని, వీటిని మీరంతా తిప్పికొట్టాలని,. ఓటు ద్వారా మరోసారి ఆయనకు అధికారం అందించగలిగే అధికారం మీకే ఉందని మరోసారి విన్నవిస్తున్నానన్నారు. రాష్ట్ర మాజీ మహిళా కమిషన్ చైర్మన్ త్రిపురాన వెంకటరత్నం, యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ పైడిశెట్టి జయంతి, బొడ్డేపల్లి పద్మజ, ఎంపీపీ గొండు రఘురాం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, సర్పంచ్ గొలివి వెంకటరమణ మూర్తి, సుగ్గు లక్ష్మీ నరసింహ దేవి, బరాటం నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు అరవల రామకృష్ణ, అందవరపు బాలకృష్ణ పీస శ్రీహరి రావు, పీసా గోపి తదితరులు పాల్గొన్నారు.

మహిళలే మహారాణులు :మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస: వైసీపీ ప్రభుత్వంలో మహిళలే మహారాణులుగా చెలామణి అవుతున్నారని, ప్రతి సంక్షేమ పథకాలు వారి పేరుతోనే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జమ చేస్తున్నారని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మూడో విడత వైఎస్ఆర్ అసరాకు సంబంధించి శనివారం పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు చాలా హామీలు ఇస్తారని, వాటిని నెరవేర్చలేకపోతారని ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి చూపించారన్నారు. పాదయాత్ర లో భాగంగా డ్వాక్రా సంఘం మహిళల రుణాలను మాఫీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం వైఎస్ఆర్ అసరా పథకం ద్వారా డ్వాక్రా రుణాలు మాఫీ మూడు విడతలుగా చేసి చూపించారని, మరో విడతలో వారి రుణాలు మాఫీ అవుతాయన్నారు.

అలాగే పలాస ఎంపీపీ ఉంగ ప్రవీణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పేరుతో అనేక పథకాలను ప్రవేశ పెట్టి ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌కు మద్దతు తెలిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం నాయకురాలు గౌతు శిరీషా మంత్రి అప్పలరాజుపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాను ఎంపిపి పదవీకి రాజీనామ చేసి పోటీకి సిద్ధంగా ఉన్నారని, తనపై శిరీషా పోటీ చేసి స్థానిక ఎన్నికల్లో గెలుపొందాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో కమిషనర్ రాజగోపాల్, ఎంపిడివో రమేష్‌నాయుడు, వైసీపీ నాయకులు హనుమంతు వెంకటరావు, పైల చిట్టి, ఉంగ సాయిక్రిష్ణలు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో : శనివారం వజ్రపుకొత్తూరు లో మూడో విడత ఆసరాకు సంబంధించిన నిర్వహించిన సభలో ముఖ్యఅతిధిగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తున్నారని అన్నారు. విద్యార్థుల చదువు కోసం అమ్మఒడి, గోరుముద్ద, మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫాం వంటి అనేక పథకాలు ప్రవేశ పెట్టి విద్యార్థుల భవిష్యత్‌కు ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి బాటలు వేశారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఉప్పరపల్లి నీలవేని ఉదయ్‌కుమార్, జెడ్పి వైస్‌చైర్మన్ పాలిన శ్రావణి శ్రీనివాసరావు, ఎంపిఎం జాంబవతి, తహశీల్దార్ అప్పలస్వామి, ఎంపిడివో ఈశ్వరమ్మ, వైసీపీ నాయకులు హనుమంతు వెంకటరావు, మద్దిల హరి నారాయణ, ఇరోతు హేమంత్, పుక్కళ్ల గురయ్యనాయుడులు పాల్గొన్నారు.

కుక్కల దాడితో జింక మృతి

విశాలాంధ్ర-ఎచ్చర్ల : మండల కాంప్లెక్స్ ఆవరణలో కుక్కల దాడితో శనివారం ఓ జింక మృతి చెందింది. ఓ జింక టీటీడీసీ సమీపాన గల చెరువులో నీరు తాగేందుకు రాగా కుక్కలు గమనించి దాడి చేశాయి. ఈ సంఘటనలో జింక తీవ్రంగా గాయపడి భయంతో టిటిడిసి వైపు పరుగులు తీసింది. టీటీడీసీ సెక్యూరిటీ సిబ్బంది జింకను కాపాడే ప్రయత్నం చేసి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ రేంజర్ జి జగదీష్, గార్డ్ కేశవరావు, సాయిరాం మహాపాత్రో సంఘటన స్థలానికి చేరుకుని జింకను రక్షించేందుకు ప్రయత్నించినా చనిపోవడంతో దహనం చేశారు.

మట్టి అక్రమ తరలింపుపై కేసు నమోదు

విశాలాంధ్ర-ఎచ్చర్ల : మండలంలోని పరీద్ పేట పంచాయతీ సుబ్బన్న చెరువు గట్టును తవ్వి అక్రమంగా మట్టిని తరలించారున్న ఫిర్యాదు పై నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వి సత్యనారాయణ తెలిపారు. సర్వే నెంబరు 537 ఒకటిలో 2.80 ఎకరాల సుబ్బన్న చెరువు గట్టును కూడా రాత్రివేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆయి కట్టు రైతు కే రంగనాథం తహసీల్దారుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశామన్నారు. మొదలవలస కృష్ణారావు, సత్తారు గోపి, గురుగుబెల్లి ఉమామహేశ్వరరావు లపై కేసు నమోదు చేశామన్నారు. ఒక జెసిబి, మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు.

గృహ సారధులు, సచివాలయ కన్వీనర్‌లతో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం రౌతులక్ష్మీపురం రోమదల సచివాలయ పరిధిలో వాలంటీర్లు గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల జగనన్న సచివాలయ ఇన్చార్జి ఏనుగుతల సూర్యం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలన్నీ పేదలకు సక్రమంగా అందించాలని జగనన్న మంచి పరిపాలన అందరికీ తెలియజేయాలని చెప్పడం జరిగింది పై కార్యక్రమంలో సర్పంచ్ ఎం అప్పలనాయుడు,ఎంపీటీసీ నడిమింటి అర్జున్‌రావు పంచాయతీ కార్యదర్శి రాము, బోంగు శ్రీరాములు, గోళ్ళ సంజీవరావు సచివాలయ కన్వీనర్లు పాల్గొనడం జరిగింది.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-మెళియాపుట్టి : రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శనివారం మెళియాపుట్టి మండల కేంద్రంలో వెలుగు ఏపిఎం లలిత అధ్యక్షతన వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడో విడత వైఎస్ఆర్ ఆసరా కింద మండలంలోని సుమారు14 వేల మంది మహిళా సంఘాలకు పైగా మహిళలకు ఐదు కోట్ల రూపాయల లబ్దిని వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికభివృద్ధి చెందాలని ఆశయంతో ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళల పేరున సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర ద్వారా గ్రామాలలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దశగా మహిళలు ఆర్థికంగా బలోపేతం జరిగేది దిశగా వివిధ పథకాలను ప్రవేశ పెడుతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆసరా ద్వారా మహిళల కలలను నెరవేర్చా రన్నరు. ప్రస్తుతం అమల్లోనున్న అన్ని సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ప్రతి మహిళా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి తో పాటు ఎంపీపీ ఈశ్వరమ్మ, జడ్పిటిసి సభ్యులు ఎండయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు బాలరాజు, ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు యోగి, ఏపీడి, ఎంపీడీవో చంద్రకుమారి, తాహసిల్దార్ సరోజినీ, ఏపిఎం లలిత, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితునికి మాతృమూర్తి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రమైన కవిటి పాత కాలనీకి చెందిన మూలి శంకర్‌రావు గత కొంతకాలంగా గొంతు క్యాన్సర్ బారినపడి బాధపడు తున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్తోమత అంతమాత్రంగానే ఉంది. విషయాన్ని తెలుసుకున్న కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తి యువజన సంఘ సభ్యులు వెంటనే స్పందించి తమవంతుగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని మూలి శంకర్‌రావు కుటుంబ సభ్యులు అందజేశారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి శంకర్ రావు కుటుంబ సభ్యులకు ఆదుకోవాలని మాతృమూర్తి యువజన సంఘ సభ్యులకు కోరారు. ఈ కార్యక్రమంలో మాతృమూర్తి యువజన సంఘం అధ్యక్షుడు నల్లాన నాగు, కార్యదర్శి సురేష్, సభ్యులు రామకృష్ణ, చలపతి, కేశవ, రమేష్,సోమేశ్, కుర్మారావు, గ్రామస్థులు నెయ్యిల కృష్ణారావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-జలుమూరు : మండలం జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగమ్ ప్రాజెక్ట్ మేనేజర్ రేవతి అధ్యక్షతన సిబ్బంది అందరికీ కూడా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సీజన్లో క్షేత్రస్థాయిలో ప్రకృతి సాగులో రైతులు వద్ద చేయవలసిన కార్యక్రమాలపై కార్యచరణ ప్రణాళికను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రకృతి సేద్య విధానాలు అన్ని అంశాలపై ప్రత్యేకంగా కార్యాచరణ అనేది సిబ్బందికి అవసరమని దానిపై అందరిని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ విభాగం నుండి నార్త్ కోస్టల్ అధికారులు ప్రకాష్, హేమ సుందర్ లు హాజరయ్యారు. వీరు ప్రకృతి వ్యవసాయాన్ని క్షేత్రస్థాయిలో పూర్తిగా రైతులు వద్దకు ఏ విధంగా తీసుకువెళ్లాలో సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. అలాగే నవధాన్య సాగు విధానాన్ని గ్రామాల్లో విస్తృతంగా రైతులు ఆచరింప చేసే విధంగా చేయాలని, సిబ్బంది అందరూ కూడా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ఉత్సాహంతో రైతులతో చేయించాల్సిన బాధ్యత మనపై ఉందని వివరించారు.

వ్యాధి నిరోధక టీకాల పరిశీలన

విశాలాంధ్ర-జలుమూరు : ప్రతినెల అన్ని అంగన్వాడి సెంటర్ నందు మొదటి బుధవారం, మొదటి శనివారం, రెండవ శనివారం గర్భిణీ స్త్రీలకు టీడీ ఒకటి రెండు ఇంజక్షన్లు వేయబడతాయని, మరల అప్పుడే పుట్టిన శిశువు నుండి సంవత్సరం నడివయసు వరకు అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించాలని, ఈ టీకా వలన శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఈ టీకాలు క్షయ, పోలియో, కంఠసరి, కోరింత దగ్గు ధనుర్వాతము, పచ్చకామర్లు, నీళ్ల విరోచనాలు, నిమోనియా, మెదడువాపు, తట్టు, రుబిల్లా మొదలగు వ్యాధులను నివారించవచ్చని వైద్యాధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నరాజులు, లక్ష్మిభాయ్, స్వప్న, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి బంగ్లా ప్రహరీగోడ ప్రారంభించిన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక పల్లిపేట జంక్షన్ సమీపంలో వున్న ఆర్ అండ్ బి బంగ్లాకు రూ.20లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను శనివారం వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా ఆర్ అండ్ బి అతిథి గృహ నిర్మాణానికి గతంలో తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకోలేదని, తమ హాయాంలో భవన నిర్మాణం కోసం రూ. 1.80 కోటి మంజూరు చేయించామని తెలిపారు. అతిథి గృహంలో వసతులు ఏర్పాటుకు రూ.16లక్షలు నిధులు కూడా మంజూరు చేసామని తెలిపారు. అలాగే మండలంలోని ఉర్లాం గ్రామంలో రూ.21.80లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని కృష్ణదాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్, బుర్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి నాయకులు, చింతు రామారావు, కనపల శేఖర్‌రావు, పొట్నూరు సాయి ప్రసాద్, ఆర్ అండ్ బి డిఈ, తిరుపతిరావు, జేఈ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వీరగున్నమ్మ బాటలో పయనించాలి : ప్రముఖ వైద్యులు దువ్వాడ

విశాలాంధ్ర-మందస : వర్గ రాజకీయ దృక్పదంతో పీడిత రైతాంగం పక్షాన నిలిచి పోరాడి అసువుల బాసిన వీర నారి సాసుమాన గున్నమ్మ రైతాంగ పోరాటం చరిత్రలో నిలిచారని, ఆమె ఆశయ సాధన కోసం ఆమె బాటలో పయనించాలని ప్రముఖ వైద్యులు దువ్వాడ జీవితేశ్వరరావు, పలాస కాశీబుగ్గ వైసీపీ పట్టణ అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్‌లు అన్నారు. శనివారం మండలం వీరగున్నమ్మపురంలో గున్నమ్మ స్థూపం వద్ద 83వ వర్ధంతి సందర్భంగా ఆమె స్థూపానికి ఘన నివాళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమిందారుల వ్యవస్థ చర్యలను, బ్రిటిష్ పాలకుల చర్యలను ధైర్యంగా ఎదిరించి నిలిచిన వీర వనిత గున్నమ్మ అని అన్నారు. రైతాంగం పక్షాన నిలిచి పోరు బాట సాగించిన గున్నమ్మ తుపాకి తూటాలకు బలై ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. జమిందారి వ్యతిరేక ఉద్యమంలో రక్త బలిదానం చేసిన వీర వనిత గున్నమ్మ మహిళా లోకానాకి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆమె చరిత్ర ఈనాటికి మరుగున పడిపోయింని, భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హేంబాబుచౌదరి పాల్గొన్నారు.

గత పోరాటాల స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం కావాలి : మాజీ ఎంపీ మధు

విశాలాంధ్ర-మందస : మందస జమిందారి వ్యతిరేక పోరాట స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధం కావాలని మాజీ ఎం.పి పి.మధు పిలుపునిచ్చారు. శనివారం మందసలో వీరగున్నమ్మ 83వ వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా వీరగున్నమ్మ స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎం.పి పి.మధు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ, పీడిత, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో మందస జమిందారీ వ్యతిరేక పోరాటం చరిత్రలో ఎంతో గుర్తింపు పొందిందన్నారు. 1940 మార్చి 26,27 తేదీల్లో పలాసలో జరిగిన అఖిల భారత రైతు సంఘం మహాసభల స్ఫూర్తితో జమిందారి విధానంపై తిరుగుబాటు సాగించారని తెలిపారు. ఈ పోరాటంలో గున్నమ్మతో పాటు మరో ఐదుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. నేటి పాలకులు మన దేశ సంపదను అదానీ, అంబానీలకు కట్టబెడుతూ ప్రజలను కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేస్తూ సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. కార్యక్రమంలో ఖగేశ్వరరావు, గోవిందరావు, నాగమణి, కృష్ణమూర్తి, లక్ష్మీనారాయణ, ధర్మారావు, ప్రసాదరావు, గణపతి, గోపాల్, దిలీప్‌కుమార్, కృష్ణమూర్తి, కేశవరావు, బాలమ్మలు పాల్గొన్నారు.

పేదలకు సొంతిళ్ళు అందించటమే జగన్ లక్ష్యం

వైసీపీ జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : రాష్ట్రంలోని పేదలందరికీ సొంతిళ్ళు అందించటమే జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం మండలం లోని కోమర్తి గ్రామంలో ఇళ్ళు లేని 13మంది కుటుంబాల వారి కోసం కేటాయించిన డా.వైఎస్ఆర్ జగనన్న ప్లాట్లకు ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఇళ్ళు ఇస్తామని అరచేతిలో స్వర్గం చూపించారని, ప్రజల్ని మోసగించి, పబ్బం గడుపుకున్నారని విమర్శించారు. పేదల కష్టాలను స్వయంగా చూసిన జగన్ నవరత్నాల్లో భాగంగా పేదలకు సొంతిళ్ళు నిర్మించి, ఇవ్వాలన్న లక్ష్యానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల పేరుతో సరికొత్త గ్రామాలు రూపుదిద్దుకుంటున్నాయని కృష్ణదాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, జెడ్పిటిసి, చింతు అన్నపూర్ణ వైసిపి నాయకులు, చింతు రామారావు, కార్పొరేషన్ ఛైర్మన్ ప్రతనిధులు, పంగ బావాజీనాయుడు, చీపురు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సతీష్ కుమార్‌పై దాడి చేసిన వైసీపీ గుండాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఎచ్చర్ల : బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్ పై దాడి చేసిన వైసీపీ గూండాల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి నేతలు కుశాలపురం బైపాస్ జంక్షన్ జాతీయ రహదారిపై శనివారం ఆందోళన చేపట్టారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ కన్వీనర్ నదుకుదిటి ఈశ్వర రావు మాట్లాడుతూ అమరావతి రైతులకు మద్దతు తెలిపిన సత్య కుమార్ పై వైసీపీ గూండాల దాడి అమానుషమన్నారు. అభివృద్ధి నిరోధక పాలనకు చరమగీతం పాడాలన్నారు. వైసీపీ ప్రభుత్వ దుశ్చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సవ్వాన ఉమా మహేశ్వరి, తమ్మినేని గోవిందరావు, గోవింద దాసు, త్రినాధరావు, తిరుపతి పాలెం సర్పంచ్ ఆకుల రవికుమార్, బంటుపల్లి ఎంపీటీసీ, టి. సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల వెల్లడిలో జాప్యం లేకుండా చర్యలు : ఫోన్ ఇన్‌లైవ్‌లో వీసీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల పరీక్ష ఫలితాలు వెల్లడిలో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటామని విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తెలిపారు. వర్సిటీలో శనివారం డైల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమంలో ఆయన ఫోన్ ఇన్ లైవ్ లో మాట్లాడారు. డిగ్రీ రెండు, నాలుగు, ఆరు సెమిస్టర్ పరీక్ష ఫలితాలను అలాగే రీవాల్యుయేషన్ ఫలితాలను ఎప్పుడు విడుదల చేస్తారని పలువురు విద్యార్థులు ఆరా తీశారు. డిగ్రీ వార్షిక పరీక్ష విధానంలో రాసి తప్పిన విద్యార్థులు తిరిగి పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారని ఫోన్ ఇన్ లైవ్లో ప్రశ్నించగా విసి స్పందిస్తూ ప్రతి ఏడాది ఈ స్పెషల్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించేందుకు అవకాశం లేదని చెప్పారు. ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్ల పై పలువురు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్‌ఎ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, డీన్‌లు డాక్టర్ ఎస్ ఉదయ్ భాస్కర్, డాక్టర్ ఎం అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

ఒరియా ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించిన ఉత్కళ దివాస్

విశాలాంధ్ర-పాతపట్నం : మండల కేంద్రం హరిజన వీధిలోగల ఒరియా ప్రాథమిక విద్యాలయంలో ఉత్కల సమ్మేళనాన్ని భీమసేన్ పండ ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన దీప ప్రజ్వలన చేసి, గోపబందు దాస్, మోహన్ దాస్, కృష్ణచంద్ర గజపతి మహారాజు లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ సిహెచ్ మణికుమార్, బూరగాం సర్పంచ్ ప్రహ్లద పొల్లాయి మాస్టారు , మురళి అపటో ఎంపీటీసీ సీతారామ పల్లి మరియు ముఖ్య వక్తలుగా జి సుదర్శనావు, రిటైర్డ్ హెచ్ఎం ఎస్సిటి హైస్కూల్ గార బంధ, ఒడిస్సా, నాగులపల్లి శ్రీనివాసరావు, రిటైర్డ్ హెచ్ఎం, గవర్నమెంట్ హై స్కూల్ గౌడ్ తాళసింగి, ఒడిస్సా-భాస్కర మిశ్రా, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, గవర్నమెంట్ హై స్కూల్ పాతపట్నం, విద్యాకమిటీ ఛైర్మన్ రవి ప్రసాద్ మహా పాత్రో, విద్యాకమిటీ సభ్యులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి, వందే ఉత్కల జనని గేయాన్ని పాడి వినిపించారు. పాఠశాల సహ ఉపాధ్యాయుని పి.లీనా, ఒరిస్సా ప్రభుత్వం ద్వారా నియమింపబడిన వాలంటర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ రాష్ట్రానికి ఇదేం కర్మ

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సరుబుజ్జిలి మండలం, చిన్నకాయితపల్లి పంచాయతీలో వీరభద్రపురం గ్రామం, బుడ్డి వలస గ్రామంలో ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ గ్రామాల్లోని ప్రజలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకత్వాల గురించి, అన్యాయాల గురించి వివరించారు. ప్రతి ఇంటికి తాను స్వయంగా వెళ్ళి చైతన్యం కలిగించారు. గ్రామంలోని ప్రజలు జగన్ పరిపాలనలో పడుతున్న ఇబ్బందులు గూర్చి తెలియచేశారు. ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, నిత్యవసర సరుకులు పెరుగుదలతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మళ్లీ ఎన్నికలలో టిడిపిని గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని, చంద్రబాబునాయుడు పరిపాలన సౌలభ్యంగా ఉంటుందని, సైకో పాలన పోయేవరకు టిడిపి జెండా పట్టుకుని కోటేశ్వరరావుతో కలసి రవికుమార్ వెనక నడుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సివ్వాల సూర్యనారాయణ, మండల అధ్యక్షులు అంబాల రాంబాబు, జడ్పిటిసి అభ్యర్థి నందివాడ గోవిందరావు, పల్లి సురేష్, కొర్ను సూర్యనారాయణ, లాగేటి పూర్ణ రావు, చిన్నాల అప్పారావు, గురువు తిరుమలరావు, మీసాల రామారావు, కందుల వెంకటరమణ, రావాడ నాగభూషణరావు, గుర్రాల చిన్నబాబు, దవల చంద్రరావు, ఎండ రామారావు, ఎచ్చెర్ల తవుడు, మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నగిరికి టీచర్స్ అసోసియేషన్ సన్మానం

విశాలాంధ్ర-సోంపేట : ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయులు నగిరి మోహనరావుకు శనివారం సోంపేట మండలా నికి చెందిన బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేపట్టారు. మోహనరావు గత 25 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సామాజికసేవల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇందుకుగాను ఆయనకు డాక్టరేట్ హైదరాబాద్‌కు చెందిన ఓ యూని వర్సిటీ ప్రధానం చేసింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు బి.ఈశ్వరరావు, టి.అచ్యుత్, వై.సురేష్‌కుమార్, ఐ.ధర్మారావు, కె.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం తినడం ద్వారానే మంచి ఆరోగ్యం

విశాలాంధ్ర-హిరమండలం : ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యవంతులుగా జీవించగలుగుతారని హిర మండలం పిహెచ్‌సి వైద్యాధికారి డా.సిహెచ్ సాయి గీత అన్నారు. శనివారం హిరమండలం 2 సచివాలయం పరిధిలోని చిన్న కోరాడ పాఠశాల లో 104 మొబైల్ వ్యాన్ ద్వారా ఫ్యామిలీ ఫిజిసియాన్ నిర్వహించి 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. సాయి గీత మాట్లాడుతు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించి రోగాలకు దూరంగా ఉండాలని కోరారు. బాల్య వివాహాలకు చెక్ పెట్టాలని మహిళల్లో నెలనెలా వచ్చు ఋతుక్రమం పరిశుభ్రత గూర్చి అవగాహన కల్పించారు. ఏచిన్న ఆరోగ్య సమస్యలు వచ్చిన అశ్రద్ధ చేయకుండా దగ్గర లో ఉన్న ఆరోగ్య కేంద్రం నకు చేరుకోవాలని కోరారు. ప్రతీ నెలకు సరిపడా మందులు, ఇవ్వడంతో పాటు బిపి, మధుమేహం, రక్తహీనత పరిక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎఎన్ఎం రాధా బాయ్, ఆశ కార్యకర్తలు బూర కృష్ణ, వేణి, కె.పద్మావతి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

రాహుల్‌కు ప్రజల్లో ఆదరణ

విశాలాంధ్ర-రణస్థలం : భారత్ జోడో యాత్ర తో కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి ప్రజల్లో ఆధరణ పెరగడంతో రాహుల్ గాంధీ పై కేంద్రం ప్రభుత్వం (బిజెపి), ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కక్షపూరితమైన రాజకీయాలను చేస్తున్నారన్నారని, ఎచ్చెర్ల నియోజకవర్గం ఇన్చార్జి కొత్తకోట్ల సింహాద్రి నాయుడు ఆరోపించారు. శనివారం రణస్థలం మండల కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందించవలసిన సంక్షేమ ఫలాలపై, మోదీ ఆదాని సంబంధాలు అక్రమాస్తులపై ప్రశ్నిస్తు న్నందుకు గాను ఉద్దేశపూర్వకమైన కేసులు బనాయించి పార్లమెంట్లో అనర్హత వేటువేయడం చూస్తు ఉంటే అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి 2024లో ఓటమి భయం పట్టుకుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్స్ కె.లక్ష్మీ కె.జోగినాయుడు, వై.సూర్య నారాయణ, ఎం.గణేష్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల మూల్యాంకన రుసుము విడుదల

విశాలాంధ్ర-ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ సెమిస్టర్ పరీక్షల మూల్యాంకన రుసుమును రూ. 27,57,284 లను విడుదల చేశామని విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తెలిపారు. డిగ్రీ 4.6 సెమిస్టర్ పరీక్షల మూల్యాంకన రుసుమును విడుదల చేసి ఆయా మూల్యాంకన కేంద్రాలకు పంపించమన్నారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రానికి రెండో సెమిస్టర్ మూల్యాంకనానికి రూ 5,16,606లు నాలుగో సెమిస్టర్ కు రూ 3,86935లు నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఒకటి రెండు ఆరు సెమిస్టర్‌లకు సంబంధించి రూ. 10,73,371లు ఆమదాలవలసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకటి రెండు ఆరు సెమిస్టర్ల మూల్యాంకనానికి సంబంధించి రూ 2,92397 లు రాజాం జిసిఎస్ఆర్ కళాశాలలో రెండవ సెమిస్టర్ కు సంబంధించి రూ 4,87,975 ఇన్చార్జిల ఖాతాలకు జమ చేశామన్నారు.

రామారావుకు శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీరాజ్ సిబ్బంది

విశాలాంధ్ర-కవిటీ: శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల శాసనమండలికి ఎన్నికైన నర్తు రామారావుకు కొత్తపుట్టుగ గ్రామంలోని ఎమ్మెల్సీ కార్యాలయం వద్ద పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్సీ రామారావుకు పంచాయతీ రాజ్ కార్యాలయం సిబ్బంది డిఈఈఎస్ శ్రీరాములు, కవిటి పి ఆర్ ఏఈఈ పి ప్రవీణ్, ఇచ్చాపురం, కంచిలి పి ఆర్ ఏఈలు బిఆర్ దొలాయి, బి సాగర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు

నేర నియంత్రణకు పటిష్ఠ చర్యలు : ఎస్పీ రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి నేర నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఎస్పీ జి.ఆర్ రాధిక ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలో నమోదైన నేరాలపై నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ఎస్పి జి.ఆర్. రాధిక శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పందన పిటిషన్లు, సీసీ కెమెరాల ఏర్పాటు, తీవ్రమైన (గ్రేవ్ కేసులు) నేరాలు, ఎన్డిపిఎస్ యాక్ట్ కేసులు, యస్.సి, యస్.టి కేసులు, పోక్సో కేసులు అను అంశాలపైన సమీక్ష నిర్వహించి ముఖ్యమైన కేసులు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పలు ముఖ్యమైన అంశాలపై పోలీసు అధికారులకు ఎస్పీ దిశా నిర్దేశాలు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ముఖ్య కూడళ్లలో బంగారం దుకా ణాలు, వ్యాపార సంస్థలు, అపార్ట్మెంట్ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని సూచించారు. కొన్ని తరహా నేరాలు ఛేదించడంలో సీసీ ఫుటేజ్ కీలకమని తెలిపారు. మహిళా పోలీసులతో క్షేత్ర స్థాయిలో మహిళలకు ఎం. ఆధార్ యాప్‌లో బయోమెట్రిక్ లోక్‌పై, రోడ్డు భద్రత నియమాలు, సైబర్ నేరాలపై అవగాహన, అక్రమ రవాణా, అక్రమ వ్యాపారులపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాలలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి స్థాయిలో చేయాలని, ముద్దాయిలను అరెస్ట్ చేసి కేసు ప్రాపర్టీ రికవరీ చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ కేసుల్లో ప్రాపర్టీ సీజింగ్, కేసు దర్యాప్తు, ముద్దాయిలను అరెస్టులో జాగ్రత్తలను పాటిస్తు ముద్దాయిలకు శిక్షపడేలా దర్యాప్తు చేయాలన్నారు.

అపరిష్కృతంగా ఉన్న కేసులపై దృష్టి సారించి, అన్ని కోణాల్లో దర్యాప్తుచేసి నిశితమైన సాక్ష్యాధారాలు సేకరించి, కేసులను పరిష్కరించాలని ఆదేశించారు. మహిళలపై జరిగిన నేరాల్లో ఫిర్యాదు అందిన వెంటనే సకాలంలో స్పందించి నేర స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించి సరైన సాక్ష్యాలు ఆధారాలు సేకరించి 60 రోజులు లోగా దర్యాప్తు పూర్తి చేసి కేసుకు సంబంధించిన అన్ని రకములైన పత్రాలుతో కోర్టులో అభియోగం పత్రాలని దాఖలు చేయాలని సూచించారు. సాంకేతికతతో త్వరితగతిన సైబర్ కేసులను దర్యాప్తు చేయాలన్నారు. మహిళ పోలీసులను సమన్వయం చేసుకుంటూ దిశ యాప్, సైబర్ మోసాలపై గ్రామ, పట్టణ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించి అన్నిరకాల సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలులో చైతన్యం తీసుకురావాలన్నారు.

- పదవ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు... ఏప్రిల్ 3వ తేదీన నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఐదుగురు పోలీసు సిబ్బంది, మహిళ పోలీసుతో బందోబస్తు ఏర్పాటుచేయాలన్నారు. పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్ష కేంద్రాల వద్ద ఇతరుల ఎవరు గుంపులు గుంపులుగా లేకుండా, జిరాక్స్ షాపులకు అనుమతి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీకాంత్, అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు, డీఎస్పీలు ఎం.మహేంద్ర, సి.హెచ్. ప్రసాదరావు, ఎస్.వాసుదేవ్, జి.శ్రీనివాసరావు, ఎం. శివరామ రెడ్డి, కె.బాలరాజు, డి ప్రసాదరావు, పోలీసు కార్యాలయం ఏవో ఎం.శివరామ రాజు, సీఐలు, వివిధ స్టేషన్ల నుంచి ఎస్ఐలు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారుల వింత నాటకం..!

- జంబ్లింగ్ విధానం పాటించని వైనం
- సెక్రటేరియట్ అంటూ తప్పించుకునే వైనం
- టెస్ట్ పరీక్షల్లో కాపీయింగ్‌కు పక్కా ప్రణాళిక

విశాలాంధ్ర-ఆమదాలవలస: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి జరగనున్నాయి. ఈ పరీక్షల్లో విద్యార్థులను జంబ్లింగ్ చేయడం ద్వారా అక్రమాలకు చెక్ పెట్టాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రయత్నిస్తున్న, జరగాల్సిన అక్రమాలు యదేచ్చగా సాగి పోతున్నాయి. తాజాగా ఆమదాలవలసలో చోటు చేసుకున్న పరిణామాలను చూస్తే అందరినీ విస్తుగొలుపుతున్నాయి. పట్టణం లో 9 ప్రైవేట్ పాఠశాలల్లో సంస్థల నుంచి 260 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవనున్నారు. పట్టణంలో భవిత, శ్రీవాణి, అశోక, ఎస్‌వివిఎస్, ఆదిత్య, సెయింట్ ఆన్స్, రవీంద్ర భారతి, సాయిరాం, సన్రైజ్, పాఠశాలల నుంచి పరీక్షలకు హాజరవుతున్నారు. అయితే పట్టణంలోని తొమ్మిది పాఠశాలలో ఎస్‌వివిఎస్, అశోక్‌లను మినహాయిస్తే పాఠశాల విద్యార్థులకు జంబ్లింగ్ వర్తించింది. ఎందుకంటే ఈ పాఠశాల విద్యార్థులు పలు పరీక్షా కేంద్రాలకు కేటాయించబడ్డారు. కానీ ఎస్వీఎస్ పాఠశాల నుంచి 60 మంది అశోక పరీక్షా కేంద్రానికి, అశోక స్కూల్ నుంచి 21 మంది ఎస్వీఎస్ పరీక్షా కేంద్రానికి కేటాయించారు. ఎస్‌వివిఎస్, అశోక పాఠశాల ల విద్యార్థులకు మాత్రమే ఇలా ఒకే కేంద్రం కేటాయించడం పై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదే సమయంలో ప్రైవేట్ పాఠశాల నుంచి కూడా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం ఒక వైపు పారదర్శకంగా పరీక్షలు నిర్వ హించాలని జంబ్లింగ్ విధానాన్ని ప్రవేశపెడితే, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఎక్కడ ఈ రెండు పాఠశాలలో పరస్పరం ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలకు ఎలా కేటాయించబడ్డారని మిగిలిన పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇలా చేయడం ద్వారా విద్యాశాఖ అధికారులు ఏమి చెప్పదలుచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాస్ కాపీయింగ్ పక్కా ప్రణాళిక రూపొందించే ఇలాచేసి ఉంటారని ఉన్నత విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై ఇటువంటి నిర్ణయాలు తీవ్ర ప్రభావితం చేస్తాయని తల్లిదండ్రులు వాపోతున్నారు. మరోవైపు ఈ రెండు పాఠశాలల యజమానులు అధికారులతో మిలాకాత్ అయి ఇలా చేయించుకుని ఉంటారని ఆరోపణలు విని పిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితులకి విద్యాశాఖ అధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది.

-ఎంఈఓ రామారావు... జంబ్లింగ్ విధానంపై ఎంఈఓ దుప్పల రామారావును వివరణ కోరగా ఏ పాఠశాల విద్యార్థులు ఆ పాఠశాల కాకుండా వేరే పాఠశాలలో పరీక్ష రాయడమే జంబ్లింగ్ విధానం అన్నారు. ఆముదాలవలస పట్టణము, మండలంలో 15 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉండగా అందులో 780 మంది విద్యార్థులు పరీక్షలకు హాజర వుతున్నారని తెలిపారు. 9 ప్రైవేట్ పాఠశాలలకు 260 మంది విద్యార్థులు ఉన్నారని స్పష్టం చేశారు. మొత్తం 1040 మంది విద్యార్థులు ఆరు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎస్‌వివిఎస్, అశోక, గవర్నమెంట్ హై స్కూల్, లక్ష్మీ నగర్ పాఠశాల, సెయింట్ టెన్స్ స్కూల్, తొగరం కేంద్రాల్లో పరీక్షలు రాస్తారని వివరించారు. వీటన్నింటికీ చీఫ్ సూపరెంటెంట్లు, డిఓలు ఉన్నారని ఇన్విజిలేషన్కు ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించామని వివరించారు. వెబ్ పర్యవేక్షణలో పరీక్షలను పర్యవేక్షిస్తామని ఉన్నతాధికారులు వివరించినప్పటికీ ఒక్క తొగరం పాఠశాలలో మాత్రమే సీసీ కెమెరాలు అమర్చారు. పరీక్షలు విధానంలో జరుగుతున్న అంశాలపై డైరెక్టర్ గవర్నమెంట్ ఎగ్జామినర్ అలీఖాన్ వివరణ కోరగా పైఅంశాలపై స్పందించలేదు.

-డీఈవో పగడాలమ్మ... ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి పగడాలమ్మను వివరణ కోరగా కౌన్సిలింగ్ అంతా ప్రత్యేక వెబ్సైట్ ద్వారా జరుగుతుందని అందులో తమ ప్రమేయం ఉండదని తెలిపారు. ఒక పాఠశాల నుంచి వేరే పాఠశాలకి విద్యార్థులను తరలించడమే జంబ్లింగ్ విధానమని వివరణ ఇచ్చారు. రెండు కేంద్రాల్లో జరిగిన విషయాన్ని ప్రస్తావించగా పరీక్షల నిర్వహణ అధికారికే తెలుస్తుందని దాట వేశారు.

మహిళల ఆర్థిక ప్రగతికి నాంది ఆసరా

- అన్ని వర్గాల సంక్షేమమే సీఎం లక్ష్యం
- వైసీపీ యువనేత తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్



విశాలాంధ్ర-సరుబుజ్జిలి : మహిళల ఆర్థిక ప్రగతికి నాంది ఆసరా పథకం అని, ఇందులో భాగంగా ఆ రోజు బ్యాంకులకు డ్వాక్రా సంఘాలు బకాయి పడ్డ రుణాలను నాలుగు విడతలుగా తీర్చేందుకు సీఎం నిర్ణయించారని వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన వైయస్సార్ ఆసరా పథకం మూడో విడత కార్యక్రమం సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే మూడు విడతల్లో చెల్లింపులు పూర్తయ్యాయని చెప్పారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి వారి సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. మీ పిల్లలు బాగా చదువుకునేందుకు అవకాశాలు కల్పిస్తున్న జగన్‌ను ఉద్దేశించి కొందరు విపక్ష నాయకులు అవాకులూ చవాకులూ మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదెంత మాత్రం తగదన్నారు. ఇవన్నీ ఆలోచించి వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ పిడి, ఎంపీపీ ప్రతినిధి కె వి జి సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ లావేటి అనీల్ కుమార్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బెవర కృష్ణవేణి, పిఎసిఎస్ అధ్యక్షులు కొవిలాపుచంద్రశేఖర్, మండల మహిళా అధ్యక్షురాలు బొడ్డేపల్లి చామంతమ్మ స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు, సంబంధిత అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

రహదారిని పరిశీలించి సర్వే జరపాలి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట తహశీల్దార్ కార్యాలయంలో టెక్కలి ఆర్‌డిఓ సీతారాములను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు శనివారం కలుసుకుని సోంపేట పట్టణంలో గల మొగలికొత్తూరు నుంచి మోడల్ స్కూల్ మీదుగా మెయిన్‌రోడ్డు వరకు వెళ్లే దారిని పరిశీలించి త్వరగా సర్వే జరిపించాలని మండల సర్వేయర్‌ను తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్, మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి నగిరి శరత్‌బాబు, ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ మన్మధరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చిన్నాజీవర్మ, మొగలికొత్తూరు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా భూమి హద్దులు నిర్ధారించుకోవాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ప్రభుత్వ ప్రైవేటు భూముల నిర్ధారణతో భూ తగాయిదాలు తగ్గించే దిశగా జరుగుతున్న రీ-సర్వే సమగ్రంగా జరగాలని పలాస రెవిన్యూ డివిజినల్ అధికారి సీతారామ్మూర్తి అన్నారు. శనివారం ఈదుపురంలో భూముల రీ-సర్వే ప్రక్రియను ఉప తహశిల్దార్ శ్రీహరి, సర్వేయర్ తవిటినాయుడలతో కలిసి పర్య వేక్షించారు. క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అయా గ్రామాలకు చెందిన రైతులు కూడా రికార్డుల్లో ఉన్న మేరకు వారి భూముల హద్దులు నిర్ధారించుకోవాలని, ఏమైనా అభ్యంత రాలు ఉంటే తహశిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించి సరి చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం భూమి సాగు చేస్తున్న రైతు పేరును సర్వే సిబ్బంది ఖచ్చితంగా నమోదు చేయాలని కోరారు.

లింగాల ఉషారాణి కుటుంబ సభ్యులను ఎంజీఆర్ పరామర్శ

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం కేంద్రంలో జడ్పిటిసి లింగాల ఉషారాణి తండ్రి ఇటీవలే మరణించడంతో విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు పోలాకి మండలం డోల గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు. ఆయనతోపాటు ఎల్ ఎన్ పేట మాజీ మండల అధ్యక్షులు వెలమల గోవిందరావు, తామర మాజీ సర్పంచ్ సిరిపురం బాబురావు, ధనుపురం మాజీ సర్పంచ్ మామిడి గంగాధర్, పట్టుపురం ఎంపీటీసీ ప్రతినిధి నంబాల వెంకట్రావు, ఆరుబోలు దశరథ, అంపిలి పోలినాయుడు, బిల్లింగి భాస్కరరావు, కోడూరు రామారావు, వాలిపల్లి వెంకటరమణ, సాసుపల్లి దాలి రాజు తదితరులు ఉన్నారు.

ప్రజా ఆరోగ్య రథాలు పక్కదారి మళ్లిస్తే ఉపేక్షించం

సర్వసభ్య సమావేశంలో టిడిపి సభ్యుల ప్రశ్నల వర్షం



విశాలాంధ్ర-పొందూరు : ప్రజా ఆరోగ్యాన్ని ప్రగతి పథంలో నడుపుతామన్న ప్రభుత్వ మాటలు నీటి మూటలు చేస్తున్నారంటూ మాజీ ఎంపీపీ కూన ప్రమీల తో కూడిన టిడిపి ఎంపీటీసీల బృందం ఆగ్రహ వ్యక్తం చేశారు. పొందూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షత వహించారు. సమావేశ ప్రారంభంలోనేదేశం ఎంపీటీసీలు సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించారు. గతంలో 104 ప్రజల మధ్య కెళ్ళి సేవలందించేదని నేడు సచివాలయాల్లో తిష్టవేసి ప్రజా వైద్యానికి తిలోదకాలు పలుకుతున్నారనిటిడిపి బృందం ముక్త కంఠంతో ప్రశ్నల కురిపించారు. మొదలవలసలో రెల్లిగడ్డ ముంపు ప్రాంతంలో హెల్త్ క్లినిక్ నిర్మాణం చేయడం ఎవరి బాగు కంటూ ఎంపీటీసీ సభ్యులు సీతారామారావు ప్రశ్నించారు. వర్షం పడితే ముంపుకు గురవుతున్న ప్రాంతంలో నిర్మాణం చేయడం సరికాదన్నారు. అవసరమైతే భవన నిర్మాణం కోసం వేరేచోట ఉన్న మా స్థలం ఇస్తామని అక్కడి కట్టండంటూ అధికారులకు తెలిపారు. పూర్తికాని మండల పరిషత్తు నూతన భవనమునుపూర్తి చేసేందుకు 15వ ఆర్థిక సంఘం నిధులు 3 లక్షల ఖర్చు చేసేందుకు తీర్మానం చేయగా, మాజీ ఎంపీపీ కూన ప్రమీలతో కూడిన తెలుగుదేశం సభ్యులు వ్యతిరేకించారు. నూతన ప్రభుత్వ భవనాన్ని కాంట్రాక్టర్ అప్పగించకుండా మీరు ఎలా తీర్మానం చేస్తారు. మేమేమైనా గొర్రెల మా ఆవులమా మీ తీర్మానాలకు బుర్రూపడాని కంటూ హెచ్చరించారు. పనులు పూర్తీచేసినా అప్పగించకుండా ఎలా తీర్మానం చేస్తారని సమావేశంలో ఉన్న సభ్యులతో ఎక్కువమంది సభ్యులు తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు మినిట్ బుక్ లో రాయాలంటూపట్టుబట్టారు. సమావేశంలో పెట్టిన ఏజెండాపై ఉన్న అధికారులకు ఫిర్యాదు చేస్తామనితీవ్ర స్థాయిలో గర్జించారు. దీంతో సభ్యులలో గంధర గోలం ఏర్పడింది. సభ మందిరంలో కేకల అరుపుల మధ్యతీర్మానాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి ఎంపీపీ ఉషారాణి వెళ్లిపోయారు. సమావేశా లకు అధికారుల రాకుండా సమావేశాలు ఎందుకు నిర్వహిస్తారని, ఎంపీడీవోయే రాకపోతే సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఎవరు చెబుతారు అంటూ టిడిపి సభ్యులు మండిపడ్డారు. సమావేశంలో పిల్లల వలసఉన్నత పాఠశాలలో నాడు నేడు పనుల కోసం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ సర్పంచ్ పోలినాయుదు ఎంఈఓ రామరాజు దృష్టికి తీసుకురాగా, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని వెల్లడించారు.మండలంలోని అనేక గ్రామాల్లోజల మిషన్ పేరుతో పైపు లైను వేసేందుకు సీసీ రోడ్లు తవ్వేసారని ఇప్పుడు ఎక్కడ చూసినా గంతలతో నిండి ఉందనివీటి కారణంగా ప్రజలు చాలా అవస్తులు పడుతున్నారంటూ పొందూరు ఎంపీటీసీ ఫోర్ సభ్యురాలు బారాన హారిక ఆర్డబ్ల్యూజెఈ చైతన్యను ప్రశ్నించగా వేగంగా గతలను పూర్తి వేస్తామని వెల్లడించారు. ఇటీవల కాలంలో ప్రజలకు అందించవలసిన నిత్యవసర సరుకులు బియ్యం కందిపప్పు అందివ్వడం లేదంటూ అధికారుల నిర్లక్ష్యమా ప్రజా పథకాలు పంపించడంలో నిర్వీర్యమా ఏమిటి కారణం అంటూ మండిపడ్డారు. ఈ సమావేశంలో జడ్పిటిసి లోలుగు కాంతారావు, వైస్ ఎంపీపీలు వందాన శ్రీదేవి, కాకర్ల చెల్లమాంబ, మాజీ ఎంపీపీ కూన ప్రమీల, ఎంఇవో రామరాజు, శ్యామలరావు ఏపీఓ శ్రీనివాసరావు మండల ఎంపీటీసీలు పాల్గొన్నారు.